## బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో మరగదాంభిగా



కాణిపాకం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవ స్థానంలో అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదో రోజు మంగళవారం మరగదాంభిగా అమ్మవారు శ్రీబాల త్రిపురసుందరి దేవిగా అలంకృతులై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మంగళవారం అమ్మవారికి బాల త్రిపురసుందరి దేవి అలంకారం నిర్వహించారు. ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. రాత్రి బాలత్రిపుర సుందరీ దేవిగా అలంకరించిన అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు.

# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



## దుర్గాదేవి అలంకారంలో ముత్యాలమ్మ తల్లి

చిల్లకూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తూర్పు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వరోజు ఉదయం గణపతి పూజ చండీ పారాయణం నవగ్రహ మండపారాధన చండీ హోమం నిర్వహించారు. సాయంత్రం సహస్రనా మార్చన సామూహిక లక్ష కుంకుమార్చన సాయంత్రం దుర్గదేవి అలంకారంలో ముత్యాలమ పులి వాహనంపై కొలువదీరి భక్తులకు దర్శన మిచ్చారు. ఉభయ దాతలుగా వరగలి గ్రామానికి చెందిన మాజీ ఆలయ చైర్మన్ వేమారెడ్డి మురళీ మోహన్ రెడ్డి దంపతులు వ్యవహరించారు.



# చంద్రప్రభలో మెరిసిన చల్లనయ్య



తిరుమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి చల్లనిదేవుడు. తనను నమ్మికొలిచిన వారిని అడుగడుగునా కాపాడుతూనే ఉంటాడు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి చంద్రప్రభవాహంపై శేషాచలదీశుడు ఊరేగారు. శ్రీని వాసుడికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన స్వామివారు రాత్రి చల్లనితెల్లని చంద్రప్రభతో కూడిన వాహనంపై విహరించాడు. మాఢవీధుల్లో భక్తులు స్వామివారికి కర్పూరహారతులిచ్చి గోవింద నామంతో పునీతులయ్యారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడిఛైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు, టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ దంపతులు, జెఈఓ వీరబ్రహ్మాం, సివి ఎస్‌ఓ మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బ రాయుడు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.



# 'భక్తజనవల్లభుడు బద్రినారాయణుడు'

## చిరుజల్లుల నడుమ సూర్యప్రభవాహనం



తిరుమల,సెప్టెంబర్ 30 ప్రభాతవార్తప్రతినిధి: మంగళవారం ఉదయం వరుణుడు చిరుజల్లులు కురుస్తుండగా...చల్లటి వాతావరణంలో సప్తగిరీశుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడు బద్రినారాయణుడుగా సూర్యప్రభపై కటాక్షించాడు. సూర్యనారాయణుడు సూర్యప్రభామధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులనుఆరోగ్యవంతుల్ని చేస్తూ దర్శనమిచ్చాడు. ఉదయం 8గంటలకు సూర్యప్రభ వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి వాహనంముందు భక్తులు గోవిందా... ఏడు కొండలవాడా గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు శాంతారాం, దివాకర్‌రెడ్డి,పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, జెఈఓ వీరబ్రహ్మాం, సివిఎస్‌ఓ మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

### పాత పాలకవర్గంచే

## 32.26 లక్షల రికవరీకి ఆదేశాలు

- ఫోర్జరీ సంతకాలు ..ఫేక్ సర్టిఫికెట్‌పై క్రిమినల్ కేసులు !!
- ఆడిటర్‌పై చర్యలు.. పదోన్నతులపై కోర్టులో కేసు !!
- కుప్పం రెస్కో అక్రమాలపై విచారణ నివేదిక బహిర్గతం !!

కుప్పం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో) పరిధిలో గత వైఎస్సార్సీపాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణాధికారి, సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి ఇచ్చిన విచారణ నివేదికలో నగదు రికవరీతో పాటు పలు అంశాలకు సంబంధించి సిఫార్సుచేశారు. వీటిలో ప్రధానంగా గత రెస్కో పాలకవర్గం నుంచి 32.26లక్షలు రికవరీకి ఆదేశించారు. అలాగే రెస్కోలో పనిచేస్తున్న 48మంది ఉద్యోగులనుంచి రూ89,563ల రికవరీ చేయాలని సూచించారు. ఇక గత పాలకవర్గం మినిట్స్ బుక్‌లో చేసిన సంతకాలు ఫోర్జరీ అని తేలితే దానిపై క్రిమినల్ కేసు నమోదుకు సిఫార్సుచేశారు. అలాగే రెస్కోలో పదోన్నతి కోసం తప్పుడు సర్టిఫికెట్ అందించిన వ్యక్తిపై క్రిమినల్ కేసునమోదుకు సూచించారు. ఇక రెస్కో పరిధిలో 124మంది సిబ్బంది అధికంగా ఉన్నారని వీరిని తాత్కాలిక పద్ధతిలో తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వీరి నియామకాలకు సంబంధించి ఎలాంటి ఖాళీలు లేకున్నా నోటిఫికేషన్ లేకుండా భర్తీ చేశారన్నారు. 108మంది ఎనర్జీ అసిస్టెంట్లను నోటీసులు ఇవ్వకనే తొలగించేందుకు అదనపు రిజిస్ట్రార్ సిఫార్సు చేశారు. ఇక రెస్కోలో జరిగిన పలు పదోన్నతులకు సంబంధించి దాఖలైన రిట్ పిటీషన్‌పై రెస్కో కోర్టును ఆ శ్రయించాలని సూచించారు. రెస్కో ఖాతాల్లో కల్పిత నమోదులు చేసిన సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశించారు. ఇక రెస్కో ఆడిటర్‌గా 2021-22లో పనిచేసిన వ్యక్తిపై చర్యలకు సూచించారు. రెస్కోలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ల అమలుకు సాంఘీక సంక్షేమ శాఖ సహకారం తీసుకోవాలని సూచించారు. కాగా రెస్కో పరిధిలో 167 పోస్టులు మంజూరై ఉండగా 229మంది ఉన్నారు. కాగా గత పాలకవర్గం ఎలాంటి వార్షిక ప్రణాళిక, బడ్జెట్‌ల ప్రస్తావనే లేకుండా పనిచేసిందని

# అగ్నిదేవుని దర్శనానికి వెళితే... రక్షించాల్సిన భటులే కాటేసారు

## దిక్కులేక రోదిస్తున్న తల్లి: ఆసుపత్రిలో బాధితురాలు

**పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లా వాసులు దేశంలోని పుణ్యక్షేత్రాలకు పోలో మని వెళుతుంటారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా వాసులకు ఇటీవల సమీపంలోని తమిళనాడులోని 'తిరుణ్ణామలై'లో పౌర్ణమి రాత్రి నిర్వహించే 'గిరి ప్రదిక్షణ' ట్రెండ్‌గా మారింది. రైలులో కేవలం మూడు గంటల పయనం. ఇక ఆర్‌టిసి ప్రత్యేక బస్సులతో మహిళలు పోలో మని తిరుణ్ణామలైలో అగ్నిలింగం దర్శనానికి వెళుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నుంచి వెళ్ళిన తల్లికూతుర్లను అదుపులో తీసుకొని కూతుర్ని కానిస్టేబ్‌ల్స్ ఇద్దరు అత్యాచారానికి పాల్పడి రోడ్డుమీద పడేసిన హృదయ విదారక సంఘటన పలువురిని కలచి వేస్తుంది.**

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పౌర్ణమి చలో అరుణాచలం. అంటూ పోలో మని తిరుపతి జిల్లాకు చెందిన మహిళలు తిరుణ్ణామలైకు పరుగులు తీస్తున్నారు. తిరుపతి,రేణిగుంట నుంచి రైల్లో వెళితే నాలుగుగంటల పయనం. అంతేకాక తిరుపతి నుంచి ప్రత్యేక బస్సులు ఇలా రవాణా సౌకర్యాలు ఏర్పడటంతో అరుణాచలేశ్వరుని దర్శనానికి భక్తితో పరుగులు తీస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నుంచి బయలు దేరిన తల్లి కూతుళ్ళు తమిళనాడు పోలీసు కానిస్టేబుల్స్ కామదాహానికి బలి అయ్యారు. తల్లి మహిళా పోలీసు స్టేషన్లో బిక్కు బిక్కు మంటూ ఉండగా కూతురు తిరుణ్ణామలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ సంఘటనను తమిళనాడు పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. అత్యాచార సంఘటనకు పాల్పడిన కానిస్టేబుల్స్‌ను అదుపులో తీసుకున్నారు. జిల్లా ఎపోలీసు అధికారులు పరుగులు తీసారు. తిరుపతి జిల్లా ఎస్‌పి కి సమాచారం అందించినట్లు సమాచారం. వివరాలు పరిశీలిస్తే శ్రీకాళహస్తికి చెందిన





పోలీసుల అదుపులో కానిస్టేబుళ్లు

ఇద్దరు మహిళలు తిరుణ్ణామలైకు స్వామి దర్శనానికి వెళ్ళారు. వారు ఓ టమోటాలు రవాణా చేసే వాహనంలో వెళ్ళినట్లు ప్రాధమిక సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ఎంథాల్ బైపాస్‌రోడ్డుపై గస్తీ తిరుగుతున్నా కానిస్టేబుల్స్ సుందర్‌రాజ్,సురేష్‌రాజ్‌లు లారిని ఆపి మహిళలు ఉండటంతో అనుమానాస్పదం అంటూ కిందకు దించినట్లు తెలిసింది.వాహనాన్ని వదలి పెట్టారు. తల్లి కూతురును తమ ఆధీనంలో తీసుకున్నట్లు సమాచారం, దాంతో కూతుర్ని బాగా కొట్టి తరువాత ఆత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం మంగళవారం వేకువ జామున బాధితురాలిని తిరుణ్ణామలై వైద్యకళాశాలకు స్థానికులు తరలించారు.

**ఇద్దరుకానిస్టేబుల్స్ అదుపులోకి . . .**

ఆంధ్ర ప్రదేశ్‌లోని తిరుపతిజిల్లాకు చెందిన ఇద్దరు మహిళలను అదుపులో తీసుకొని కూతుర్ని అత్యాచారం చేసిన కానిస్టేబుల్స్ సుందరం రాజ్, సురేష్‌రాజ్‌లను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం. వారిని ఓ రహస్య స్థలంలో పెట్టి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.ఈ సంఘటన తెలిసిన వెంటనే జిల్లా అధికారులు స్పందించారు. తమిళనాడు ఎస్‌పి సుధాకర్, అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ సతీష్‌లు విచారణ జరిపారు. ఆసుపత్రికి వెళ్ళిబాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వర్గాలతో చర్చించినట్లు సమాచారం.

# హైటెన్షన్ టవర్ పైనుండి పడి శ్రీవారి భక్తుడు మృతి

### కర్ణాటక కడూరుకు చెందిన శివానిగా గుర్తించిన పోలీసులు...





టవర్ తీగలకు వేలాడుతున్న యువకుడు, వలలో పడిన యువకుడు

రేణిగుంట సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గురవరాజు పల్లె సబ్ స్టేషన్ సమీప పొలాల్లోని 220 కె.వి హై టెన్షన్ విద్యుత్ టవర్ పై నుండి పడి మంగళవారం కర్ణాటక రాష్ట్రం కడూరుకు చెందిన శివాని మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా... కర్ణాటక రాష్ట్రం కడూరు కు చెందిన శివాని తన బావ మిత్రులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం వీరంతా తిరుగు ప్రయాణం కోసం రేణిగుంట రైల్వే స్టేషన్ చేరుకున్నారు. స్టేషన్ బయటకు వెళ్లి మద్యం సేవించి వస్తానని బంధువులకు చెప్పి వెళ్ళాడు. అతను ఎక్కాల్సిన ట్రైన్ వెళ్లిపోవడంతో ట్రైన్ ఎక్కలేకపోయాడు. బంధువులకు ట్రైన్ మిస్ అయిందని చరవాణి ద్వారా చెప్పడంతో వేరే ట్రైన్‌లో రావాలని వారు చెప్పినట్లు సమాచారం. అయితే స్టేషన్ రెండవ వైపు నుండి బయటకు వచ్చిన శివాని తిన్నగా గురవరాజు పల్లె చేరుకొని మద్యం మత్తులో అక్కడున్న హై టెన్షన్ విద్యుత్ టవర్ ఎక్కాడని అందరూ అంటున్నారు. ఉదయం ఎవరో వ్యక్తి టవర్ పై హల్ చల్ చేయడాన్నీ గుర్తించిన స్థానికులు అర్బన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్బన్ సీఐ జయచంద్ర, ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో అక్కడకు చేరుకొని అతనిని స్తంభం పై నుండి దిగాల్సిందిగా కోరారు. అతను దిగకుండా అటు నుండి ఇటు నుండి అటు మారుతూ వచ్చాడు. అతన్ని సురక్షితంగా దింపడం కోసం పోలీసులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి అగ్నిమాపక సిబ్బందిని పిలిపించి వలను కూడా ఏర్పాటు చేశారు. ఈలోగా రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు అక్కడకు చేరుకొని ఆ వ్యక్తిని ఎంత బతిమిలాడిన కిందకు దిగలేదు. దాదాపు కొన్ని గంటల పాటు పోలీసులను అతను ముప్పతిప్పలు పెట్టాడు. ఎట్టకేలకు పైనుండి కిందికి దూకాడు. అతడు నేలపై పడిపోకుండా పోలీసులు వలను పట్టుకున్నారు. అతను వలపై పడినప్పటికీ అంత ఎత్తు నుండి పడడంతో శరీర భాగాలు బాగా అదిరి ఉంటాయని పలువురు భావిస్తున్నారు.పోలీసులు హుటాహుటిన అతనిని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌కు తరలించారు. వైద్యులు ఎంత శ్రమించినా అతని ప్రాణాలు నిలువలేదు. రేణిగుంట పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు...

## తిరుచానూరులో హత్యాయత్నం - ముద్దాయిలు అరెస్ట్

### - 11 మంది నిందితులు అరెస్టు.. మరో ఇద్దరు కోసం గాలింపు - సిఐ సునీల్ కుమార్



తిరుచానూరు, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త:

తిరుచానూరు నేతాజీ వీధిలో వారం రోజుల క్రితం బీటెక్ చదువుతున్న దినేష్ అనే యువకుడుపై అదే కాలేజీలో చదువుకుంటున్న మురళీకృష్ణ అలియాస్ కుహల్ అతని మిత్రులతో కలసి హత్యాయత్నం జరిపిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం విధితమే. ఈ ఘటనను తీవ్రంగా పరిగణలోకి తీసుకున్న పోలీసులు నిందితుని గాలించి 11 మందిని అరెస్టు చేశారు. మరో ఇద్దరుపై గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ మంగళవారం ఉదయం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సిఐ మాట్లాడుతూ తిరుపతి అర్బన్ ఎస్పీ సుబ్బారాయుడు మరియు అడిషనల్ ఎస్పీ,డిఎస్పిల ఆదేశాల మేరకు తిరుచానూరు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో 11 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలియజేశారు. మరో ఇద్దరు నిందితులను గాలిస్తున్నామని త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు. ఒకే అమ్మాయిని ఇద్దరు యువకులు ప్రేమించడమే ఈ హత్యాయత్నానికి ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలియజేశారు. బాధిత యువకుడు దినేష్ ఆరోగ్యం నిలకడగా ఉందని తనకు చికిత్స కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్నాథం, ఏఎస్ఐ మురళి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






దుర్గాష్టమి సందర్భంగా వి.కోటలో మంగళవారం 4005 పాల కలశాలతో మహిళల శోభాయాత్ర



## "బంగారుగొడుగు" ఊరేగింపు

తిరుమలసెప్టెంబర్30 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రథోత్సవంలో రథంపై భాగాన అలంకరించే "బంగారుగొడుగు" మంగళవారం సాయంత్రం ఊరేగించారు. ఈ గొడుగును కల్యాణకట్ట మిరాశీ దారులు అందజేస్తారు. కల్యాణకట్ట వద్ద నుండి ఈ బంగారుగొడుగు ఊరేగింపులో టిటిడి ఛైర్మన్ ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఈఓ వీరబ్రహ్మాం, కల్యాణకట్టమిరాశీదారుడు పంతులూరి రామనాథం,కల్యాణకట్ట డిప్యూటీ ఈఓ వెంకటయ్యలు ఊరేగింపుగా తీసుకెళ్లి అందజేశారు.

## తెలుగుదేశం వారే మైనర్ బాలికపై అత్యాచారం నిందితులు

- ఎమ్మెల్యే గురజాలపై వైకాపా నియోజకవర్గ ఇన్ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి ధ్వజం

చిత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



చిత్తూరు నగరం మురకంబట్టు నందనవనం పార్కులో మైనర్ బాలికపై ప్రియుడి ఎదుటే అత్యాచారం చేసిన ముగ్గురు నిందితులు తెలుగుదేశం పార్టీకి చెందిన వారేనని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా ఇన్ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి అన్నారు. చిత్తూరు వైకాపా కార్యాలయంలో మంగళవారం ఎంసి విజయానందరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైకాపా సోషల్ మీడియాలో ఈ ఘటనపై విస్తృతంగా ప్రచారం జరగడంతోనే మైనర్ బాలికపై అత్యాచారం ఘటన వెలుగు చూసిందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు అత్యాచారం నిందితులు వైకాపా పార్టీకి చెందిన వారేనని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అత్యాచారంకు పాల్పడిన ముగ్గురు నిందితులను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకోవడం జరిగిందన్నారు. చిత్తూరు నగరంలో అభివృద్ధి అంటే బాగున్న చెరువులను తోడివేయడమేనని అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు నిరూపిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే గురజాల బెదిరింపులకు ఇక్కడ బెదిరే వారెవ్వరు లేదని, తప్పుడు కేసులకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు గాయత్రిదేవి, కె.పి శ్రీధర్, జ్ఞానజగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాస్కెట్‌బాల్ విజేత చిత్తూరు

చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



గుడివాడలో ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు జరిగిన ఎపి బాస్కెట్‌బాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో చిత్తూరు జిల్లా బాస్కెట్‌బాల్ జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంటులో రాష్ట్ర వ్యాప్తంగా 14 పురుష జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్‌లో చిత్తూరు జట్టు రామచంద్రాపురం(తూర్పుగోదావరి) జట్టుపై 78-66 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. విజయం సాధించిన చిత్తూరు జట్టు క్రీడాకారులు, కోచ్ పిడి ఎస్.జేమ్స్‌ను రాష్ట్ర బాస్కెట్‌బాల్ అధ్యక్షులు టి.చెంగల్రాయనాయుడు, జిల్లా కార్యదర్శి జి.సురేష్‌బాబు, భాస్కర హోటల్ అధినేత ఎన్‌పిఎస్ ప్రకాష్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నీలో ఉత్తమ క్రీడాకారుడిగా జె.ఆదర్శ్‌పాల్, ఉత్తమ షూటర్‌గా ఆకాష్‌లు ప్రత్యేక బహుమతులు పొందారు.

## ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరుపై హర్షం

గుడిపాల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి లిక్కర్ కేసులో బెయిల్ మంజూరు కావడంపై మండల వైకాపా నాయకులు, ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి రజనీకాంత్, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డిలు హర్షం తెలిపారు. కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులు, కార్యకర్తలపై కుట్ర, కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తమ నాయకుడు ఎంపీ మిథున్‌రెడ్డి లిక్కర్ కేసు నుండి క్లీన్ చీట్‌తో బయటపడుతారని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభం అయ్యిందని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సునామీ తరహా విజయం సాధిస్తుందన్నారు.

## వీధి సునకాలు స్వైర విహారం

పాలసముద్రం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



పాలసముద్రం మండలంలోని అన్ని పంచాయతీలలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నాయి. పంచాయతీ లలోని అన్ని గ్రామాలలో కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ పాఠశాలకు వెళ్లే విద్యార్థులపై, చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్ పై వెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులను వెంబడించి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి . వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు .రాత్రి సమయంలో సైతం రోడ్లపైకి నడుచుకుంటూ వెళ్లే వారిపై అదేవిధంగా మూగ జీవులపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయి ఇంత జరుగుతున్న పంచాయతి అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## బ్యాంకు పేరు మారడంతో ప్రజల ఇక్కట్లు

పాలసముద్రం: సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



పాలసముద్రం మండలంలో కేవలం సప్తగిరి గ్రామీణ బ్యాంకు మాత్రమే ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ఆదేశాలతో నాలుగు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 2025 మే ఒకటో తారీఖున విలీనం అయి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా ఏర్పడడంతో ఖాతా నెంబర్లు ,చెక్ బుక్కులు ఐఎఫ్ఎస్ఐ కోడ్ నెంబరు మారడంతో ప్రజలు కొత్త నెంబర్ల కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. బ్యాంకు నుంచి ప్రజలకు సరైన అవగాహన కల్పించక పోవడంతో మారిన కొత్త ఖాతా నెంబర్ల కోసం అధిక సంఖ్యలో ప్రజలు బ్యాంకు కు చేరుకోవడంతో తగిన సిబ్బంది బ్యాంకులో లేకపోవడంతో గంటకొద్దీ క్యూలైన్ లలో వేచి ఉన్నారు. మండలంలో ఒకే బ్యాంకు ఉండడంతో వారు చెప్పిందే ఇక్కడ శాసనం. ఎవరూ ప్రశ్నించడానికి ధైర్యం చేయరు అడిగితే రేపు లోను ఇవ్వరేమో అనే భయంతో లో లోపల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి మండలానికి ఇంకొక బ్యాంకు ను నెలకొల్పాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎంపి మిథున్ రెడ్డి బెయిల్ పై రావడంతో వైసిపి నేతలు సంబరాలు

కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



ఎంపి మిథున్ రెడ్డి విడుదలైన సందర్భంగా కావేరి గారిపల్లి పంచాయతీ కొమ్మి రెడ్డిగారిపల్లెలో బానసంచలు కాల్చి వైసిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల్లో పులిచెర్ల మండలం ఎంపీపీ సురేందర్ రెడ్డి, రాఘవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కేశవ రెడ్డి, రాజమూర్తి, కృష్ణమూర్తి, మునికృష్ణ, రామ్మూర్తి రెడ్డి, విసి వట్టిపల్లి వెంకటేష్, మనీ పాల్గొన్నారు.

## ఎపి బెస్త సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్‌గా తిరుమగళ్

కుప్పం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



ఎపి బెస్త సంక్షేమం, అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్‌గా కుప్పంకు చెందిన తిరుమగళ్ ప్రకాష్‌ను ప్రభుత్వం నియమించింది. సోమవార ం ఈమేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. గత కొన్నేళ్లుగా పార్టీ కోసం మహిళా విభాగంలో చురుగ్గా పనిచేస్తున్న తిరుమగళ్ సేవలను గుర్తించిన అధిష్ఠానం ఆమెకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. తిరుమగళ్ నియామకం పట్ల తెదేపా శ్రేణులు, మహిళా నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈమెతో పాటు పూతలపట్టుకు చెందిన అమరావతి, సూళ్లూరు పేటకు చెందిన పళనిబొమ్మనలకుసైతంకార్పోరేషన్ డైరెక్టర్లుగా అవకాశం లభించింది.

## రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి డైరెక్టర్‌గా శరవణకుమార్



కుప్పం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి డైరెక్టర్‌గా కుప్పం మండలం అడవిబూదుగూరుకు చెందిన శరవణ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. ఈయన తెదేపా ఐటిడిపి విభాగం రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్నారు. ఈయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం కనీస వేతనాల సలహామండలి డైరెక్టర్‌గా నియమించింది. ఈయన నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం తెలిపారు.



తిరుమల బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి చంద్రప్రభ వాహనాన్ని, కళాబృందాల ప్రదర్శనలను భక్తులతో కలసి గ్యాలరీలో కూర్చొని తిలకిస్తున్న టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు

## గణనాధుని సేవలో హౌసింగ్‌శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి

కాణిపాకం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ సతీసమేతంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలసి కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయంలో రాజగోపుం వద్ద ఆలయ ఏఈఓ రవీంద్రబాబు,అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబు, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అరగొండలో పోలీసులచే వాహనాల తనిఖీ

తవణంపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

మండలంలోని అరగొండ కొత్త బస్టాండులో స్థానిక ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వాహనాల రికార్డులను పరిశీలించి రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. అలాగే మైనర్లుకు వాహనాలు ఇచ్చిన తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలకు సంభందించి రికార్డులు సక్రమంగా లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై చిరంజీవి హెచ్చరించారు. అనంతరం ఆయన బస్టాండులోని వ్యాపారస్థులతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## వరసిద్దుని దర్శించుకున్న సీనియర్ ఐఏఎస్ అధికారిణి

కాణిపాకం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



రాష్ట్ర సీనియర్ ఐఏఎస్ అధికారిణి వాణీమోహన్ మంగళవారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయంలో రాజగోపుం వద్ద ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారివెంట ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకారంలో పార్వతీ దేవి అమ్మవారు

కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం పార్వతీదేవి దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్రరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు.

## కుప్పం ఎక్సైజ్‌స్టేషన్‌లో వాహనాల వేలం: ఎక్సైజ్ సిఐ

కుప్పం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన టువీలర్లు, ఫోర్ వీలర్లను జిలా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్, అసిస్టెంట్ సూపరింటిండెంట్ ఆదేశాల మేరకు అక్టోబర్6న బహిరంగ వేలం వేయనున్నట్లు కుప్పం ఎక్సైజ్ సిఐ నాగరాజ తెలిపారు. వేలంలో పాల్గొనేవారు తమ ఆధార్, పాన్‌కార్డులను తమ వెంట తీసుకుని అదేరోజు ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక ఎక్సైజ్‌స్టేషన్‌లో ధరావత్తు చెల్లించాలన్నారు. వేలం దక్కించుకున్న వారు వేలం మొత్తంతో పాటు జిఎస్టీ చెల్లించి అదేరోజు చెల్లించాలని పేర్కొన్నారు. అట్లు చేయని ఎడల ముందు కట్టిన నగదు ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం జరుగుతుందన్నారు.

## శ్రీవారి కళ్యాణోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

కుప్పం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పెరటాసి మాసం సందర్భంగా అక్టోబర్ 4న మండలంలోని శ్రీ బేటరాయస్వామి కొండ వద్ద టిటిడి అధ్వర్యంలో నిర్వహించే శ్రీవారి కళ్యాణోత్సవానికి సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లుచేపడుతున్నారు. కళ్యాణోత్సవం నిర్వహించే విశాలమైన ప్రాంతంతో పాటు భక్తుల కు భోజనాలు అందించే ప్రాంతాలను శుభ్రం చేయిస్తున్నారు. మరో పక్క భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసేందుకు అధికారులు, నేతలు సమన్వయంతో పనిచేస్తున్నారు. కళ్యాణోత్సవంకు సుమారు యాభైవేలమంది హాజరయ్యే అవకాశం ఉండడంతో పోలీసు అధికారులు వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు.

## నృత్యకళాకారులకు కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పుచే ఆర్థికసాయం

కుప్పం,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



నృత్యంలో ప్రతిభ కనబరుస్తున్న దళిత నృత్య కళాకారులకు కొత్తపేట తెదేపా యూనిట్ ఇన్‌చార్జ్ అప్పు(ముఖేష్) తనవంతుగా ఆర్థికసాయం చేశారు. డ్యాన్స్ మాస్టర్ నాగరాజు అధ్వర్యంలో ఈ నృత్యకళాకారులు త్వరలో బెంగళూరులో జరిగే పోటీల్లో పాల్గొంటారు. దీంతో వారికి సరైన వసతులు, ఖర్చుల నిమిత్తం కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు పదివేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. విద్యార్థులు విద్యలో సైతం రాణించాలని ఎప్పు డు ఏ అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే తగుసహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు.

## సిఎం చంద్రబాబును కలసిన శాంతిపురం నేతలు

శాంతిపురం,సెప్టెంబర్30 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడును శాంతిపురం మండల తెదేపా నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రిని కలసిన వారిలో నేతలు విశ్వనాథనాయుడు,పిఎసిఎస్ ఛైర్మన్‌గోపాల్,బాలు, చంద్రారెడ్డి, నాగరాజు ఉన్నారు.

## భూగర్భ డ్రైనేజ్ పనుల పరిశీలన

రామకుప్పం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక తిమ్మసముద్రం కాలనీలో పదిహేనులక్షల వ్యయంతోభూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.మంగళవారం ఈ పనులను దేశం నేతలు పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, నేతలు పెరుమాళ్, చంద్రారెడ్డి, బాల రాజు, సుబ్రి,మురళీమోహన్,పద్మమ్మ పాల్గొన్నారు.

## ఫ్యాక్టో ఆధ్వర్యంలో 7న విజయవాడలో ధర్నా

చిత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:




రాష్ట్రంలోని ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా అక్టోబర్ 7వ తేదీ విజయవాడ ధర్నా చౌక్ నందు వేలాది మంది ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఫ్యాప్టో పరిశీలకులు పి.నరోత్తమరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు విజయవాడలో అక్టోబర్ 7వ తేదీ నిర్వహించే ధర్నాను విజయవంతం చేయడానికి మంగళవారం సాయంత్రం జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎస్.మణిగండన్ ఆధ్వర్యంలో చిత్తూరు ఎన్జీఓ హోమ్‌లో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఫ్యాప్టో పరిశీలకులు సరోత్తమరెడ్డి, ఫ్యాప్టో నాయకులు ఫ్యాప్టో పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి తప్పించడం, అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్‌సి, మధ్యంతర భృతి మంజూరు, సిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానం, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెన్షనర్లకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తయినా ఏ ఒక్క హామీని ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ఉద్యోగులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెబుతూనే రాష్ట్రంలోని 12 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించి ఏ ఒక్క సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించిన పరిస్థితి లేదన్నారు. అలాగే మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యంతో పాటు అర్బన్ ఎంఇఓ పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ మణిగండన్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల్లో జాప్యం వల్ల మృతి చెందిన ఉద్యోగులకు వారసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమావేశంలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, సెక్రటరీ జనరల్ మునీర్ అహ్మద్, కో-ఛైర్మన్ రామమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ ఎన్ఆర్ మదన్‌మోహన్‌రెడ్డి, జగదీష్, చిట్టిబాబు, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, రెడ్డప్పనాయుడు, పార్థసారథి, ముక్తార్ అహ్మద్, చంద్రన్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## శ్రీ దుర్గాదేవిగా వెలసిన శ్రీ చాముండేశ్వరి



పుంగనూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని చదళ్ళలో వెలిసిన శ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం లో నవరాత్రి ఉత్సవాల వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతుల ఆధ్వర్యంలో జిల్లాలో ఎక్కడా లేనంత వైభవంగా అహోరాత్ర హోమాలు పూజలు నిర్వహించబడు తున్నాయి. మంగళవారం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని శ్రీ దుర్గా దేవి అలంకరణలో అత్యంత వైభవంగా ప్రతిష్ఠించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పుంగనూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి వందలాదిమంది మహిళా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎన్విఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది సాయంత్రం జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి నాట్యకళా మండలి వారి ఆధ్వర్యంలో శ్రీ సాసవలి చిన్నమ్మ కథ హాస్య నాటకం ప్రేక్షకులను అబ్బురపరిచింది. కళాకారులను ట్రస్ట్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి శాలువా జ్ఞాపికాలతో సత్కరించారు. సాయంత్రం పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## మహిళలకు పావలా వడ్డీకి రుణాలు

సదుం, సెప్టెంబర్ 30 ప్రభాత వార్త



మండల పరిధిలోని మహిళలందరికీ పావలా వడ్డీకి రుణాలు అందజేయనున్నట్లు చదుము సింగిల్ విండో అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదు మంది నుంచి పదిమంది వరకు మహిళలు గ్రూపుగా ఏర్పడి తమ సొసైటీకి వస్తే మహిళకు రెండు లక్షలు చొప్పున రుణాన్ని అందజేస్తామన్నారు. అదేవిధంగా ఎవరికైనా సరే ఇంటి మరమ్మతులకు ఇంటి నిర్మాణానికి మూడు లక్షల నుంచి 5 లక్షల వరకు రుణాలు ఇస్తామన్నారు. సమావేశంలో మండల తెదేపా కన్వీనర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల మాజీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, కృష్ణయ్య, శ్రీరాములు రెడ్డి, జోగా విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపిటిసి కుమార్, రఘునాథరెడ్డి నారాయణ, డిసిసి బ్యాంక్ మేనేజర్ నాగమణి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## అంటు వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

సదుం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త




అంటు వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ దివ్య అన్నారు. మంగళవారం మండలంలోని నడిగడ్డలో సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి, టిబి తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సురక్షితంగానీ లైంగిక సంబంధాలలో పాల్గొంటే హెచ్ఐవి వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. అలాగే వ్యాధిగ్రస్తులు గర్భవతులు అయితే తగు జాగ్రతలు తీసుకోవాలని చెప్పారు. ఈ ఏఎన్ఎం సుజాత, ఆశ వర్కర్ పార్వతి, ఎంహెచ్పి మనిషా, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## సదుం ఆర్ఐగా గోపి

సదుం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సదుం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా గోపి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కూడా సదుంలో పనిచేశారు. ప్రస్తుతం తిరిగి సదుంకు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.

## దుర్గామాత అలంకరణలో చౌడేశ్వరిదేవి అమ్మగారు

సదుం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



దసరా ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ ఆలయాల్లో అమ్మవార్లకు దుర్గా దేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. జాండ్రపేటలోని శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని, కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని, పచారిమాకుల పల్లె గంగాపురమ్మ దేవి ఆలయంలో అమ్మవారిని మంగళవారం దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. బూరగమంద గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదార్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపి మిథున్‌రెడ్డి కడిగిన ముత్యం : నాగభూషణరెడ్డి

చౌడేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి కడిగిన ముత్యమని వైకాపా మండలాధ్యక్షుడు గౌడ ప్పగారి నాగభూషణరెడ్డి అన్నారు. లిక్కర్‌కేసులో మిథున్‌రెడ్డికి ఎసిబి కోర్టులో బెయిల్ లభించి నందున మండల వ్యాప్తంగా సంబరాలు చేశారు. ఈక్రమంలో కొలింపల్లి క్రాస్‌వద్దగల దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహం వద్ద మిథున్‌రెడ్డి చిత్రపటానికి పెద్దఎత్తున పాలాభిషేకాన్ని నిర్వహించారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుం బాన్ని ఎలాగైనా ఇరకాటాన పెట్టాలని చూస్తున్నారనీ, అయితే ధర్మమే నిలుస్తుందన్నారు. మండల ఉపా ధ్యక్షుడు జంగాలపల్లి రమణ, బోయకొండ మాజీ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, మాజీ ఎంపిపి రుక్మి ణమ్మ, నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షురాలు అనుప్రియ, మహిళా నాయకురాలు యశోద, సంషీర్, లడ్డు రమణ,గంగిరెడ్డి,రాజన్న,రాము,వెంకట్రెడ్డి,ఒడులపేటసుబ్రమణ్యం,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా మహోత్సవాల్లో అధికారులు

బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండలో జరుగుతున్న దసరా మ హోత్సవంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. పుంగనూరు కోర్టు న్యాయ మూర్తి చంద్రశేఖ ర్‌రెడ్డి, పలమనేరు ఆర్డీఓ భవానీలు అమ్మవారిని దర్శించుకొన్నారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం వారిని సాదరంగా ఆహ్వానం పలికి దుర్గాదేవి అలంకారంలో వున్న అమ్మవారి దర్శ భాగ్యం కల్పించారు. యాగశాలలో పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

## వైష్ణవీదేవి ఆలయంలో సామూహిక చండీహోమం

చౌడేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



పుదిపట్ల స్వయంభు వైష్ణవీదేవి ఆలయంలో జరుగు తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు దుర్గాదే విగా అలరించింది. ఉదయాన్నే ఆలయంలో ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచా మృతాభిషేకం, అలంకరణ గావించారు. దుర్గాష్టమిని పురష్కరించుకొని ఆలయంలో వేదపం డితుడు విశ్వనాథ్‌శాస్త్రిచే నిర్వహించిన సామూహిక చండీ, ప్రత్యంగిరా హోమా లు భక్తులను అలరించింది. పలమనేరు ఉమాశంకర్, రజిత, మునిరత్నంరెడ్డి, గీత, పుంగనూరు వేణు, శిల్ప, తెల్లనీళ్ళపల్లి శంకర్‌రెడ్డి, శంకరమ్మ, బిల్లేరు ఆనందాచారి, రత్నమ్మ, పుదిపట్ల ఆంజప్ప, అంజ మ్మలుఉభయదారులుగావ్యవహరించారు. ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి వసతులు సమకూర్చారు.

## జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట

పూతలపట్టు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో పేద మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట కలుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ జీఎస్టీ తగ్గింపుకు చొరవ చూపారన్నారు. ప్రజలే ముఖ్యం అనే విధానంతో తీసుకొచ్చిన ఈ కొత్త జీఎస్టీ విధానం ప్రతి ఇంటికి రైతులకు విద్యార్థులకు వివిధ రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. నిత్యావసర వస్తువులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గింది. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టీవీలు, ఏసీలు, సిమెంట్ వంటి వాటిపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతి వారికి పెద్ద ఊరట లభించింది. అంతేకాకుండా, స్వీట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీమ్స్‌పై పన్ను 5 శాతానికి తగ్గింది. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్లపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. సేవా రంగం, హోటల్ వసతులపై జీఎస్టీ తగ్గించడం వల్ల హోటల్ ఛార్జీలు తగ్గుతాయి.

# తిరుపతి డివిజన్



## పర్యవేక్షణ ప్రశ్నార్థకం:దర్శనానికి తోపులాట

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై జరుగుతున్న నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయ ఉద్యోగుల పర్యవేక్షణ కొరవడటం, ఒకే సారి ఒరెండు లైన్లను అనుమతించటంతో తోసులాట తొక్కిసలాట చోటు చేసుకుంది.ముఖ్యంగా అభిషేకాల సందర్భంగా దర్శనాలను ఆపటం,తో భక్తులు అసహనానికి గురయ్యారు. అభిషేకాల సందర్భంగా గేట్లు మూసివేయటం విఐపిలు, ఉభయదారులకు అనుమతించటంతో గంటల తరబడి నిరీక్షిస్తున్న భక్తులు అసహనానికి గురయ్యారు. గేట్లు తెరచిన వెంటనే భక్తులు ఒక్కసారిగా ఎగబడటంతో కొంత సేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అష్టమి,నవమి సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారని తెలిసి కూడా ఇక్కడ ప్రత్యేక నిఘా, పర్యవేక్షణను చేయక పోవటంతో పరిస్థితి అదుపుత ప్పింది.

## వైకాపా ఎస్‌సి సెల్ కార్యదర్శిగా శ్రీకాళహస్తి వాసి

తొట్టంబేడు,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



రాష్ట్ర వైకాపా ఎస్‌సిసెల్ కార్యదర్శిగా తొట్టంబేడు మం మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో స సన్మానం ఏర్పాటు చేసారు. ఇటీవల వైకాపా రాష్ట్ర క కల్పించటంలో మాజీ శాసనసభ్యుడు మధుసూదనరె బలహీనం కాకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ మండలానికి చెందిన చింతారాజేంద్రను నియమిం చిత్తూరుజిల్లా ప్రధానకార్యదర్శి ఉన్నం వాసుదేవనాయ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ రాబోయేది మన ప్రభుత్వమే అని డిజిటల్ బుక్‌తో లెక్కలు తేలుస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో తొట్టంబేడు మండలం అధ్యక్షుడు కోగిల సుబ్రమణ్యం,మురళి, వీరేంద్ర, కిరణ్,నాగరాజు, డేవిడ్, సుబ్రమణ్యం, వెంకటయ్య,బబాల, గురవయ్య,ఆనంద్,అంకయ్య,పూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వనదుర్గాదేవిగా దక్షిణ కాళీమాత

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన కైటాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన దక్షిణ కాళీమాత ఆలయంలో అమ్మవారికి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం 'వన దుర్గాదేవి'అలంకారాన్ని నిర్వహించారు. దక్షిణాన వెలసినఅమ్మవారి ఆలయాన్ని జీర్ణోద్ధారణ గావించారు. అతి పురాతనమైన ఆలయం కావటంతో కొత్త అందాలను అందించారు.దాంతో ఈ నవరాత్రి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు మంగళవారం కదలి వచ్చారు.అమ్మవారికి ఆలంకారాలను పూజారి చంద్ర స్వామి నిర్వహిస్తున్నారురోజుకొకఅలంకారాలతోభక్తుల్నిఆకట్టుకుంటున్నారు

## ఆనందవల్లి అమ్మవారికి దుర్గాదేవి అలంకారం

శ్రీకాళహస్తి రూరల్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన అమ్మ వారు అనందవల్లికి దసరా నవరాత్రి మహోత్స వాల్లో భాగంగా మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవిగా ముస్తాబు చేసారు. ఈ ఆలయానికి చక్కటి రోడ్డు సదుపాయం ఏర్పడిన తరువాత గుడిమల్లంలోని పరశురామేశ్వరాల యానికి భక్తులతో పాటు అతిధుల తాకిడి పెరిగింది.ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఇఓ రామచంద్రారెడ్డిలు చక్కటి ఏర్పాట్లు చేసారు.దాంతో ఉభయదారులను కూడా ఖరారు చేసారు. మంగళవారం ఉభయదారులు వాసుదేవనాయుడు,శంకుతల,పుష్పలత గంగయ్య, డివైయస్‌పి మధుసూధన,సునిత,ఈశ్వరప్రసాద్‌నాయుడు,కుసుమ, ఆకుల సతీష్‌కుమార్,అశ్వనిలు సారె తీసుకురాగా అమ్మవారిని అలంకరించారు. ఉభయదారులను వేదపండితులతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను చైర్మెన్ బత్తల గిరి నాయుడు అందించారు.



## దుర్గాదేవిగా నల్లగంగమ్మ

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి బహదూరుపేటలో వెలసిన నల్లగంగమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్నారు.చైర్మెన్ కంతారమేష్ సారథ్యంలో ఉ త్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఆయన స్వీయపర్య వేక్షణలో అలంకారాలను పర్యవేక్షిస్తున్నారు.వచ్చిన మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన మహిళలు భవాని మాల ధరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవిగా ముస్తాబు చేసారు.అష్టమి మంగళవారం రాగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరు కాగా వారికి తతీర్థ ప్రసాదాలను కంతారమేష్,కమిటి సభ్యులు అందించారు

## అంజేరమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దుర్గాష్టమి పర్వదినం సందర్భంగా వడమాలపేట సమీపంలోని అంజేరమ్మ తల్లిని మంగళవారం దర్శించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఎమ్మెల్యే అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ దుర్గాష్టమి పర్వదినం సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని దుర్గమ్మ తల్లిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## అభివృద్ధి పనుల్లో ముందుండి ప్రజాసేవ చేయండి - ఎమ్మెల్యే

కేవీబీ పురం, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:



అభివృద్ధి పనుల్లో ముందుండి ప్రజాసేవ చేసి, ప్రజలకు సేవలు అందిస్తే భగవంతుని సేవలు అందించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పగలనేది, రాత్రి అనేది లేకుండా పని చేస్తున్నారని ప్రజా సంక్షేమానికి మంచి పనులు చేసి మీరు కూడా మంచి పేరు తెచ్చుకోవాలని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు.మండల కేంద్రమైన కేవీబీ పురంలో జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఆరు పంచాయతీ భవనాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 32 లక్షలతో జారుపాళెం, కొత్తూరు, సూరమాల, రాగిగుంట తదితర పంచాయతీల్లో భవనాలు నిర్మాణాలు మూడు నెలల లోపు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. కొత్త పింఛన్లకు ఏర్పాటు చేయాలని ఎవరైనా పంచాయతీలో అవసరమైన వారిని కూడా గుర్తించాలని కార్యదర్శులను కోరారు. ఈ జనరల్ బాడి సమావేశానికి హాజరు కాని వారిపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఆర్టీసీ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి కోసం ఏర్పాటును బస్సులు కొరత ఉందని ఉన్న సర్వీసు నడపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అర్హులైన వారికి విద్యుత్ సరఫరా కల్పించాలని, విద్యుత్ లోటు లేకుండా చేయాలని విద్యుత్ ఏఈని కోరారు. మండలంలో పక్కా గృహాలు అర్హులైన వారు కావాలంటే ప్రతి ఒక్కరు తహసీల్దార్ ద్వారా సర్టిఫికెట్లు పొందిన వారికి పక్కా గృహాలు మంజూరు చేస్తానని తెలిపారు. కేవీబీ పురంలో ఆధార్ సెంటర్‌ని, డిజిటల్ అసిస్టెంట్‌ను సచివాలయాలకు రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో బాధ్యత వహించి మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీపతిని జిల్లా జాయింట్ కలెక్టర్‌కి మండల తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో రాయదుర్గం మునిలక్ష్మి, నందకుమార్, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులు, జడ్పీటీసీ మూర్తి మునెమ్మ, సుబ్బయ్య, తహసీల్దార్ రోశయ్య, సీడీపీవో, ఎంఈవో లక్ష్మిపతి, రవికుమార్‌లు, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసిటీ పరిశ్రమలో ఆయుధ పూజ వేడుకలు

సత్యవేడు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:



శ్రీసిటీలోని పలు పరిశ్రమలు మంగళవారం ఆయుధ పూజ వేడుకలను ఎంతో ఉత్సాహం తో, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నాయి. కంపెనీల ఉత్పత్తికి వినియోగించే పనిముట్లు, యంత్రాలు, వాహనాలను అలంకరించి పూజలు నిర్వహించారు. పరిశ్రమలను పువ్వులు, ముగ్గులతో కొత్త కాంతులీనేలా తీర్చిదిద్దారు. కార్మికులు భద్రత, శ్రేయస్సును కాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజను నిర్వహించారు. ఆధ్యాత్మికత, సంస్కృతి సంప్రదాయాలు, ఐక్యతను ప్రతిబింబించేలా శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ వేడుకలు చోటు చేసుకున్నాయి. కాగా మరికొన్ని పరిశ్రమలు బుధవారం ఆయుధ పూజ నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

## విశేష అలంకరణలో దుర్గాదేవి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



సూరావారిపల్లి సమీపంలోని సురభి గోసంరక్షణశాలలో మంగళవారం విశేష అలంకరణలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి వివిధ రకాల సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన పట్టువస్త్రాలు, వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ధునిపూజ గోపూజ, దుర్గామాత కరుణాకటాక్షాలకోసం మహామంగళహారతులిచ్చారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను అలరిం చాయి.

## స్విమ్స్ యూనివర్సిటీని ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లో

ప్రథమ స్థానంలో నిలపాల్సి, స్విమ్స్ డీన్ డా. అలోక్ సచిన్

తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ యూనివర్సిటీని ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లో ప్రథమ స్థానంలో నిలపాలని స్విమ్స్ డీన్ డా. అలోక్ సచిన్ పిలుపు నిచ్చారు. మంగళవారం శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల కౌన్సిల్ హాల్‌లో జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో ముందజ కోసం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్.ఆర్.వి కుమార్, ఎస్వీ యూనివర్సిటీ రిటైర్డ్ రిజిస్ట్రార్ టి.సిద్దయ్య, డీన్ డాక్టర్. అలోక్ సచిన్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఉషా కళావత్, మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్.అల్లాడి మోహన్‌లు పాల్గొన్నారు. స్విమ్స్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో అభివృద్ధి చేయడానికి డాక్టర్. టి. సిద్దయ్య ఎస్ వి యూనివర్సిటీ రిటైర్డ్ రిజిస్ట్రార్, ఎక్స్పర్ట్ మెంబర్ ఆఫ్ ఏ.ఐ.సి.టి.ఈ అండ్ చైర్మన్, నాక్ పీర్ టీం వారు ఈ రోజు ఫ్యాకల్టీని ఉద్దేశించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ ముఖ్య అతిథి డాక్టర్ టి.సిద్దయ్యని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఎంహెచ్‌ఆర్‌డి ఆమోదించిన ఫ్రేమ్ వర్క్ దేశవ్యాప్తంగా సంస్థలను ర్యాంక్ చేయడానికి ఒక పద్ధతిని వివరిస్తుంది. వివిధ విశ్వవిద్యాలయాలు, సంస్థలను ర్యాంక్ చేయడానికి విస్తృత పారామితులను గుర్తించడానికి ఎంహెచ్‌ఆర్‌డి ఏర్పాటు చేసిన కోర్ కమిటీ ద్వారా వచ్చిన మొత్తం సిఫార్సుల నుండి ఈ పద్ధతి తీసుకోబడింది. ఈ పారామితులు విస్తృతంగా బోధన, అభ్యాసం వనరులు, పరిశోధన, వృత్తిపరమైన పద్ధతులు, గ్రాడ్యుయేషన్ ఫలితాలు, అవుట్ రీచ్, ఇన్‌క్లూజివిటీ, పర్సెప్షన్‌లను కవర్ చేస్తాయి. ఈ ప్రోగ్రాం నిర్వహించడానికి కోఆర్డినేటర్‌గా కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, స్విమ్స్ డిప్యూటీ రిజిస్టర్ డాక్టర్ యర్రం రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ముక్తేశ్వరయ్య, డాక్టర్ మధు బాబు, డాక్టర్ నరేంద్ర,వివిధ విభాగాలుకు చెందిన వైద్యులు, అసిస్టెంట్ డైరెక్టర్ జి.బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి పర్వదినం సందర్భంగా ఓపి, ఓటిలకు సెలవు

తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)కు విజయదశమి సందర్భంగా 2వ తేది (గురువారం), ఓ.పి, ఓ.టిలకు సెలవు దినంగా ప్రకటించారు. స్విమ్స్ అత్యవసర విభాగవు (క్యాజువాలిటీ) సేవలు యదాతథంగా కొనసాగుతాయని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

## క్రీడా అకాడమీలు మళ్ళీ ప్రారంభించాలి

తిరుపతి క్రీడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



ఆగిపోయిన క్రీడా అకాడమీలు తిరిగి మళ్లీ యధావిధిగా ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం శాప్ ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్వి రమణ, శాప్ బోర్డు మెంబర్ ఈ. రజనీ తిరుపతికి విచ్చేసి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జిల్లా కోచ్‌లతో కలిసి డిఎస్ఏ స్పోర్ట్స్‌కు కేటాయించిన ఎస్వి యూనివర్సిటీకి సంబంధించిన భవనాలను, యాస్ వి ఆర్ట్స్ కాలేజీలో గతంలో శాప్ ద్వారా నడుపబడిన హాకీ అకాడమీలను పరిశీలించారు. క్రీడాకారులలో దాగి నైపుణ్యాన్ని మెరుగు పరిచే విధంగా వారికి ఉత్తమ క్రీడా శిక్షణ, ప్రోత్సాహం కల్పించే విధంగా ఆగిపోయిన క్రీడా అకాడమీలు మళ్లీ పునః ప్రారంభించాలని మన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. క్రీడా అకాడమీలు ముఖ్య ఉద్దేశంగా డిఎస్‌డిఓ, కోచ్‌లతో చర్చలు జరిపారు. కాంప్లెక్స్ సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి, జిల్లా కోచులు ఆఫీస్ సిబ్బంది, సబ్ స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

## కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని

- తిరుపతి అర్బన్ డిప్యూటీ తహశీల్థార్ రామచంద్ర

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతిఅర్బన్ డిప్యూటీ తహశీల్థార్ రామచంద్ర సూచించారు. మంగళవారం తిరుపతి పరిధిలోని పోస్టల్‌కాలనీ, ఉప్పంగి హరిజనవాడ వార్డు సచివాలయం వద్ద పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కాలనీలో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్థార్ మాట్లాడుతూ సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించ వద్దన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఎస్ఐ.మహబూబ్ భాష, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లోకనాథరెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు ముని, టిడిపి నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో పాట్నా హైకోర్టు జడ్జి

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



వాయులింగేశ్వరుని సన్నిధిలో మంగళవారం పాట్నాహైకోర్టు జడ్జి జస్టిస్ అలోక్ కుమార్ సిన్హా కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ మోహన్ వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లను ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, ఎపిఆర్ఓ రవి, స్థానిక కోర్టు న్యాయమూర్తులు శ్రీనివాస్‌నాయక్, బేబీరాణి, కోర్టు పర్యవేక్షకులు రవి పర్యవేక్షించారు.

## భక్తులు మస్తు: ఏర్పాట్లు మందగమనం

ఎందుకింత నిర్లక్ష్యం, హిందూధార్మిక మండలి

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబం ధంగా ఉన్న కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలసందర్భంగా అష్టమి, నవమి, దశమి సందర్భంగా మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతారు.అయితే వచ్చిన మహిళలకు సదుపాయాలు కల్పించటంలో ఎందుకో దేవస్థానం అధికారులు నిర్లక్ష్యం వహించటం శోచనీయం అని హిందూ ధార్మిక మండలి కన్వీనర్ గరికపాటి రమేష్‌బాబు మంగళవారం ధ్వజమెత్తారు.ఈ మేరకు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డికి వినతి పత్రం అందించారు.సోమవారం నుంచి కనకాచలంపై మహిళా భక్తుల తాకిడి పెరిగింది.ఇక్కడ మహిళల మనోభావాలకు అనుగుణంగా 'దీపాలు వెలిగించుకొనుటకు అనుమతి ఉన్నా మూడు రోజులుగా రద్దీ పెరగటంతో దీపాలు వెలిగించుకొనుటకు స్థలం చాలటం లేదని ఆరోపించారు. దాంతో మహిళ మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఇక భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించిన మహిళల కళ్ళముందే పరిశుభ్రత పేరుతో దీపాలు ఆరక ముందే తోసేస్తున్నారని వివరించారు.ఇది మహిళల అసహనానికి కారణమౌతుంది.ఈ సమస్యను అధికారులు పరిశీలించాల్సి ఉంది. ఇక కొండపైకి వెళ్ళటానికి ఇబ్బంది పడే వారు కొండ కింద భాగాన దీపాలు మెట్ల మీద వెలిగించుటకు ప్రయత్నిస్తున్నారని వివరిం చారు. కాబట్టి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరారు.. మెట్ల వద్ద కాలభైరవ ఆలయం, శివాలయం ఉన్నాయి.అక్కడ అవకాశం కల్పిస్తే బాగుంటుందని గరికపాటి రమేష్‌బాబు వివరించారు.

## శివయ్య సేవలో ఒంగోలు అదనపు ఎస్‌పి



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఒంగోలు జిల్లా అదనపు ఎస్‌పి కుటుంబ సభ్యులతో వాయులింగేశ్వరుని దర్శిం చుకున్నారు. వారికి ఆలయ మర్యాద లతో ప్రోటోకాల్ ఎఇఓ మోహన్ వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత మృత్యుంజయ ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.ఆయనకు స్వాగతం ఏర్పాట్లును తెలుగుదేశం నాయకుడు లక్కమనేని మధు,కోటేశ్వరరావులు పర్యవేక్షించారు.

## తిరుమల ఆలయం పుస్తకావిష్కరణ

తిరుమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్తప్రతినిధి:



తిరుమల ఆలయ వైభవం భావితరాలకు అందించాలనే సదుద్దేశ్యంతో తెలుగు, ఆంగ్లం,తమిళం, కన్నడ,హింధీ భాషల్లో పుస్తకాన్ని రూపొందించిన రచయిత్రి డాక్టర్ పసుమర్తి రామలక్ష్మి చక్కగా రచించారని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అభినందించారు. ఆమె రచించిన తిరుమల ఆలయ వైభవం పుస్తకాన్ని మంగళవారం మధ్యాహ్నం ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో బిఆర్‌నాయుడు ఆవిష్కరించారు. ఛైర్మన్ సహకారంతో పుస్తకంపై సర్వహక్కులు టిటిడికి రచయిత్రి అందించారు. సరళమైన భాషలో తిరుమల విశేషాలు రూపొందించిన రచయిత్రిని ప్రత్యేకంగా అభినందించారు.

## భాగవతంలోని ఘట్టాలతో బొమ్మలకొలువు

తిరుపతి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



భాగవతంలోని ఘట్టాలతో దసరా సందర్భంగా తిరుపతిలో బొమ్మలకొలువు చేపట్టారు. గత 60 సంవత్సరాలుగా ఈ వేడుకలు బండ్లవీధిలో తిప్పారెడ్డి నివాసంలో అలనాటి నాటికలు, సినిమాలకు పూర్వం ప్రముఖ పాత్రలు పోషించేలా ఉంది. బొమ్మలకొలువును రాయలసీమరంగస్థలి కళాకారులు చైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, పులిగోరుమునేంద్రరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందరెడ్డి, సింగంశెట్టిసుబ్బరామయ్య,రామిరెడ్డి, ఈశ్వరయ్య వీక్షించారు.

## ఎమ్మెల్యేని కలిసిన జనశక్తి విద్యుత్‌ఎంప్లాయిస్ అధ్యక్షులు

తిరుపతిరూరల్,సెప్టెంబర్30 ప్రభాతవార్త:



తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఏపి స్టేట్ జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తోకల అశోక్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి పవన్‌కుమార్, సంయుక్త కార్యధర్శి వెంకటాద్రి, డిస్కం కార్యధర్శి శ్రీరామమల్లిఖార్జున, డిస్కం కోశాధికారి సోమశేఖర్, కాంట్రాక్టు కార్మికుల కార్యధర్శి వెంకటేష్, డిస్కం అధ్యక్షులు రామానాయుడు, ధరేనంద్ర, కిరణ్‌కుమార్, హర్షవర్ధన్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో శ్రీమూలస్థాన ఎల్లమ్మ

తిరుపతిరూరల్,సెప్టెంబర్30 ప్రభాతవార్త:



దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీమూలస్థాన ఎల్లమ్మ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుపతి రూరల్ తుమ్మలగుంట చెంచువారి కాలనీలో వెలసిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త బిరుదాల సిద్దారెడ్డి ఆధ్వర్యంలో తొమ్మిదోవరోజు వైభవంగా జరుగుతున్నాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉభయ దారులు ఉభయదారులు మృణాలి వెంకటేశ్వరరావు, పృధ్వీ, సాహితి, బాలకృష్ణారెడ్డి, లక్ష్మీ, వేణుగోపాల్‌రెడ్డి, సోమిశెట్టి కొండలరావులకు ధర్మకర్త బిరుదాల సిద్దారెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాదాలు అందజేసారు.

## దసరా వేళ సోనాటా కలెక్షన్స్ 2

తిరుపతి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా జరుపుకునే దసరా పండుగ వేళ సోనాటా వాచీలు 2 కలెక్షన్స్ ఆవిష్కరించింది. పండుగ జరుపుకునేలావాచీలురూపొందాయి. ఈ కొత్తవాచీల శ్రేణి, బహుమతిగా సంతోషా న్నిస్తుంది. నీలం,ఆకుపచ్చ రంగుల డయల్స్ వాచీలకు మరింత ఆకర్షణనిస్తాయి. క్రోనోగ్రాఫ్. తేదీని చూపించే ఫీచర్లు ,సూర్య చంద్రుడి సూచిక వాచ్‌కు ప్రత్యేకత. సోనాటా కలెక్షన్స్ స్టోర్స్‌లో" డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. సోనాటావాచెస్.ఇన్.వెబ్‌సైట్‌లో చూడవచ్చని నిర్వాహ కులు తెలిపారు.

## శ్రీమహిషాసురమర్దిని దేవి అలంకరణలో శ్రీశక్తి చాముండేశ్వరిదేవి

తిరుపతిరూరల్,సెప్టెంబర్30 ప్రభాతవార్త:



దేవీ శరన్నవరాత్రులలో భాగంగా తొమ్మిదవ రోజు శ్రీశక్తి చాముండేశ్వరి దేవి శ్రీమహిషాసురమర్దిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుపతి రూరల్ తుమ్మలగుంట క్రాస్, ఎల్ఎస్ నగర్‌లో వెలసిన శ్రీశక్తి చాముండేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కన్నులపండవుగా జరుగుతున్న విషయం తెల్సిందే. మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారము, హోమం నిర్వహించారు. ఉభయదారులుగా సాయి గిర్వాణి, మల్లిక,శేఖర్, జయరామ్‌నాయుడు, సరస్వతి, పురుషోత్తం, నిరుపమ,శ్రావణి, నరేష్ తదితరుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేసారు. ఉభయదారులకు ఆలయధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారికి చీరతో పాటు అమ్మవారికి తీర్థప్రసాదాలు అందజేసారు. ముఖ్యఅతిధులుగా డిఆర్‌డిఓ పి.డి.శోభన్‌బాబు దంపతులు, మాజీ వైస్ చాన్సలర్ జానకిరామయ్య, భాగ్యలక్ష్మీ దంపతులు, ఎపిఎం పత్తిపాటి నాగేశ్వరరావు దంపతులు, పంచాయతీ కార్యధర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాగౌరి అలంకరణలో అష్టమ దుర్గ

వైభవంగా "శ్రీ ఉగ్రప్రత్యంగిరాకాళి" నవరాత్రి ఉత్సవాలు

చంద్రగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



మహాగౌరి అలంకరణలో అష్టమ దుర్గ భక్తులకు దర్శనమిచ్చారు. తొండవాడ పంచాయతీలోని శ్రీ ఉగ్రప్రత్యంగిరా కాళిపీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పీఠాధిపతి సూరి స్వామి వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం , మధ్యాహ్నం మహాగౌరి హోమం, చ ండి హోమం నిర్వహిం చారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని బంగారు ఆభరణా లతో విశేష అలంకరణతో దేదీప్యమానంగా ముస్తాబు గావించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## వాసవి కన్యకాపరమేశ్వరికి వెండి నాగహారతి కానుక

చంద్రగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



స్థానిక కొత్తపేట, బజారువీధిలో వెలసియున్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి పాతపేటకు చెందిన గాధంశెట్టి గుణశేఖర్ సౌజన్య దంపతులు, కుమారుడు గాధంశెట్టి కేశవ మిత్ర మంగళవారం రూ.35,000/-లు విలువైన 220 గ్రాముల వెండి నాగహారతి గరిటెను అమ్మవారికి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఓంకార్ భరత్‌రాజ్ లక్ష్మీ శశాంక దంపతులు దాతలకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సన్మానించారు. అమ్మవారు తమ కులదైవమని ఆమె ఆశీస్సులతో తమవంతు కానుక అందజేయగలిగినట్లు దాతలు వెళ్ళడించారు.

## శ్రీ రాజశ్యామలాదేవి అలంకరణలో శ్రీమరకతశక్తికాళి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో మంగళవారం శ్రీరాజశ్యామలాదేవి అలంకరణలో శ్రీమరకతశక్తికాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వ రానంద మహా భారతి స్వామిఆధ్వర్యంలోమంత్రమహేశ్వరి రమ్యానందభారతి అమ్మవారికి విశేష పంచామృత అభిషేకం నిర్వహించారు. నూతన పట్టు వస్త్రాలు వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో విశేష అలంకరణ గావించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్త్రీమూర్తులకు సువాసినీ పూజ నిర్వహించారు. సాయంత్రం కళాకారులచే నిర్వహించిన గానకచ్చేరి భక్తులను అలరించింది. దేశవిదేశాల నుండి హాజరైన భక్తులకు ఆశీస్సులు అందజేశారు.

## దుర్గాదేవి అలంకారంలో శ్రీచెంగాళమ్మ



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మణ్ణికి శ్రీ దుర్గాదేవి అలంకారాన్ని చేశారు. అలంకారానికి నెల్లూరుకు చెందిన గంగిశెట్టి సాయికుమార్ ఉభయకర్తగా ఉన్నారు. దేవస్థాన యాగ మండపంలో నిర్వహిం చిన చండీ యాగానికి మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, హారిక దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కళాంజలి సంస్కృత సంస్థ నెల్లూరు వారిచే సినీ భక్తి విభావరి, చెన్నై వారిచే శాస్త్రీయ సంగీత ప్రదర్శన భక్తులను అలరించాయి. ప్రతినిత్యం అమ్మణ్ణికి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి సారెను సమర్పించే ప్రక్రియలో భాగంగా సాయినగర్, పరమేశ్వరనగర్, మహదేవ్‌నగర్, ఝాన్సీ నగర్, ఇందిరానగర్ నుంచి భక్తిపూర్వకంగా సమర్పించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సారెను సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పచ్చా మాధవ నాయుడు పాల్గొన్నారు. దేవస్థాన సహాయ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

# గూడూరు డివిజన్

## శరన్నవరాత్రి వైభవం... తిలకించిన కనులదే భాగ్యం



కోట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ రూపాల్లో కొలువ దీరిన అమ్మవార్లను దర్శించుకుని భక్తులు తరిస్తున్నాయి. ఉత్స వాల్లో భాగంగా తొమ్మిదిరోజు మంగళవారం గూడలిలోని రామలింగ చామండేశ్వరిదేవి దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. మంగళవారం రామలింగ చామండేశ్వరీదేవి ఆలయంలో అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ ఉత్సవాలు ఆలయ ధర్మకర్త ఆశం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి.

అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు...

## వేతనం పెంపుకు కేంద్రం అంగీకారం : ఎంపీ



వెంకటగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అలాగే సెర్ప్, మెప్మా పథకాలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి పనికి తగిన పారితోషికం కల్పించాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఫిబవరిలో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో జీరో అవర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వీరు తీవ్ర అసమానతలకు గురవుతున్నారని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి ప్రతాప్‌రావ్ జాధవ్ సమాధానం ఇచ్చారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ.4,500, అంగన్‌వాడీ సహాయకులకు రూ.2,250 గౌరవ వేతనం చెల్లిస్తున్నట్లు, అదనంగా కార్యకర్తలకు రూ.500, సహాయకులకు రూ.250 ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ వనరుల మేరకు మరింత గౌరవ వేతనం అదనంగా చెల్లించవచ్చని తెలియజేశారు. సంవత్సరానికి 20 రోజుల సాధారణ సెలవులు 180 రోజుల ప్రసూతి సెలవు, రెండు సెట్ల యూనిఫాంలు కూడా అందజేస్తున్నారని పేర్కొన్నారు.

## దుర్గదేవి అలంకారంలో ముత్యాలమ్మ తల్లి



చిల్లకూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తూర్పు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. తొమ్మిదోవ రోజు ఉదయం గణపతి పూజ చండీ పారాయణం నవగ్రహ మండపారాధన చండీ హోమం నిర్వహించారు సాయంత్రం సహస్ర నామార్చన సామూహిక లక్ష కుంకుమార్చన సాయంత్రం దుర్గదేవి అలంకారంలో ముత్యాలమ పులి వాహనంపైకొలువదిరి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అర్థరథంపై మాడవీధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా వరగలి గ్రామానికి చెందిన మాజీ ఆలయ ఛైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్ రెడ్డి దంపతులు వ్యవహరించారు. అదేవిధంగా కలవకుండా గ్రామంలో కొండపై వెలిసి ఉన్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఆదిలక్ష్మి అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు మంగళ వారం ఉదయం సాముహికంగా కుంకుమార్చన నిర్వహించారు సాయంత్రం రాజ్యలక్ష్మి అలంకారంలో ఆదిలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలు తిప్పగుంటపాలెం గ్రామానికి చెందిన ఎల్లుండి ప్రభాకర్‌రెడ్డి సువాసనమ్మ, వరదలు రామ్మోహన్ రెడ్డి, గిరిజమ్మ దంపతులు వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాద్ స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఛైర్మన్ కందల అర్చన, ఈవోలు కె నవీన్ కుమార్, రవి కృష్ణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

## దుర్గాదేవి అలంకరణలో మహాలక్ష్మమ్మ



వాకాడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: వాకాడు మండలం గంగన్న పాలెం గ్రామంలోని మంగళవారం దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామంలోని భక్తులు పలు పూజలు అభిషేకాలు చేపట్టారు, ఆలయ ధర్మకర్త అయోధ్య బాల చంద్రయ్య శెట్టి మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లోని భాగంగా మహా లక్ష్మమ్మ ఆలయంలోని దుర్గాదేవి అలంకరణలో ప్రత్యేక పూజలు అభిషేకాలు తో పాటు పంచామృత ఏకాదశి అభిషేకాలు జరిగాయని తెలిపారు.

## వైయస్సార్‌సీపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ



పెళ్లకూరు సెప్టెంబర్ 30 ప్రభాత వార్త : కూటమి ప్రభుత్వంలో వైయస్సార్సీపీ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతూ కార్యకర్తలును అనేక రకాలుగా ఇబ్బంది పెట్టుతుండడంతో వారికి అండగా నిలిచేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన వైఎస్ఆర్సీపి డిజిటల్ బుక్ పోస్టర్‌ను మాజీ ఎన్.డి.సి.సిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు వైఎస్సార్సీపి పార్టీ మండల కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ శేఖర్‌రెడ్డి జడ్పిటిసి నన్నం ప్రిస్కిల్లా వైయస్సార్సీపి మండలాధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం కర్ణం రఘునాయుడు,ఎల్లు మోహన్, హరిరెడ్డి, మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో శ్రీపార్వతీదేవి



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రులలో భాగంగా మంగళవారం పార్వతీదేవి శ్రీ మహిషాసురమర్ధిని అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చింది. దుర్గాష్టమిని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. దివంగత పాలెం రాధాకృష్ణారెడ్డి, హంసవేణమ్మ జ్ఞాపకార్థం అలంకార ఉభయకర్తలు శ్రీనివాసులురెడ్డి, శివచంద్రవళిలు వ్యవహరించారు. ఆలయ ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి పర్యవేక్షణలో ప్రధానార్చకులు పెల్లేటి సునీల్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## హరిహర క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



వెంకటగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: కర్ణకమ్మ వీధిలో వెలసిన హరిహర క్షేత్రం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 9వ, రోజు విష్ణుదుర్గాదేవిగా దర్శనమిచ్చిన శ్రీశ్రీకాత్యాయని దేవిఅమ్మవారు. నవనీత కృష్ణుడుగా దర్శనమిచ్చిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారు స్వామివార్లకు అలంకరణ చేసిన వారు వనమణికంఠ స్వామి, అర్చకులు హరినాథశర్మ స్వామి వారు.

## శ్రీ మహిషాసురమర్ధిని అలంకారంలో కన్యకాపరమేశ్వరిదేవి



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారికి మంగళవారం మహిషాసురమర్ధిని అలంకారం చేశారు. సాయ ంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీలక్ష్మీ చెన్నకేశవ నాట్యమండలి శ్రీనివాసరావు ట్రూప్‌చే కృష్ణా జిల్లా యుద్ధం ప్రదర్శన నిర్వహించారు. ఉత్సవమూర్తి పుష్పాలంకరణకు పి.హరి కుమార్, ఎం.నరసింహులు, పి.మదన్‌కుమార్, నవ్యశ్రీ, ధనుష్ కుమార్ ఉభయకర్తలుగా ఉన్నారు. ప్రత్యేక పుష్పాలంకరణకు అయితా గోవర్ధన్‌రావు దంపతులు, దేవస్థాన ఛైర్మన్ కాకి శ్రీరామమూర్తి, కార్యదర్శి పైడిమర్రి కిషోర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## పేదవారికి సాయం చేయడంతో సంతృప్తి : రాజనేని



గూడూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: పేదవారికి సాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరెక్కడ ఉండదని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు తెలియజేశారు. ఆయన జన్మదినం సందర్భంగా పేద మహిళకు తోపుడు బండిని అందజేశారు. చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వారి కుటుంబ సభ్యులు, అభిమానులు పూలమాలలో శాలువాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో ఫౌండర్ శిరీషమ్మ, అధ్యక్షులు పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు, నెల్లూరు అర్బన్ ఎంఈఓ హమీద్, బాబు, శ్రీదేవి, ప్రజెంద్రారెడ్డి, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ బ్రిడ్జి వద్ద పొంచి ఉన్న ప్రమాదం



పెళ్లకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : పెళ్లకూరులోని స్థానికంగా ఉన్న అండర్ పాస్ బ్రిడ్జి క్రింద ట్యూబ్ లైట్లు కోసం వేసిన కరెంటు వైర్ తెగిపోవడంతో వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. అంతేకాకుండా ఈ బ్రిడ్జ్ రెండు గ్రామాలకు మధ్యన ఉండడం మరియు మండల కేంద్రంలో ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి నిరంతరం ప్రజలు ఎక్కువగా ఈ బ్రిడ్జి కింద నుంచే రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఈ కరెంటు వైర్లు తెగిపోవడంతో ప్రజలు భయాందోళనకు గురై ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ తెగిపడిన కరెంటు వైర్లను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదల సంజీవనికి కొత్తరూపు

కోట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాలు, క్లిష్టమైన ప్రసవాలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గుండెపోట్లు, విపత్తుల సమయంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే ఆపద్బాంధవి (108 అంబులెన్సులు) కొత్తరూపు సంతరించుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యాధునిక సదుపాయాలు ఉన్న నూతన వాహనాలను సమకూర్చింది. గుండెపోటు బాధితులకు సత్వరమే చికిత్స అందించేలా ఆటోమేటిక్ ఎక్స్‌టర్నల్ డెఫిబ్రిలేటర్ (ఎఇడి) సమకూర్చారు. దీంతో జీరో అవర్‌లో సేవలు అందనున్నాయి. ఒకేసారి ఇద్దరు రోగులకు ఆక్సిజన్ అందించేలా ఏర్పాట్లు ఉన్నాయి. రోగులను తరలించేందుకు అనువైన స్ట్రెక్చర్ సమకూర్చారు. అత్యవసర వైద్యానికి సంబంధించిన ఇంజక్షన్లు, ఔషధాలు వాహనంలోనే ఉంటాయి. ఇంజిన్‌పై ఉన్న బ్యానెట్ పై పసుపు రంగ అద్దారు. వాహనంలో నిఘా కోసం అత్యాధునిక సీసీ కెమెరా అమర్చారు.

## కార్యకర్తల రక్షణ కొరకే డిజిటల్ బుక్



గూడూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: కార్యకర్తల రక్షణ కొరకు వైసీపీ డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను తీసుకువచ్చిందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. గూడూరు పట్టణ, రూరల్‌కు సంబంధించి వైసీపీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ని గూడూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో గూడూరు పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, గూడూరు రూరల్ పార్టీ అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ,రూరల్ వైసీపీ వైసీపీ నాయకులు మండి శ్రీనివాసులు రెడ్డి,భీమవరపు శ్రీనివాసులురెడ్డి, సృజనరెడ్డి, సుభాన్, పూర్ణచంద్ర, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయికి స్వాగతం



పెళ్లకూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్‌గా ఎన్నికై, తొలిసారి పెళ్లకూరు మండలానికి విచ్చేసిన సందర్భంగా సూళ్లూరుపేట నియోజక వర్గ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆదేశాలతో పెళ్లకూరు మండల అధ్యక్షుడు విజయ్ మల్లాం నేతృత్వంలో జనసేన నాయకులు ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల అధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ గింది సతీష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ బాలు శెట్టి, ఏఎంసి డైరెక్టర్ కేశవరెడ్డి, జనసేన నాయకులు కుంపటి శ్రీను, సందీప్, ఉపేంద్ర, కళ్యాణ్, కార్తీక్ , ప్రభు, మున్నా, వెంకటేష్, సుమన్ రెడ్డి, సుధీర్, వెంకటేశ్వర్లు, విజయ్, ప్రవీణ్, హర్ష, బాలాజీ, జీవన్, అభిరామ్ నాయకులు పాల్గొన్నారు.

## పొదుపు మహిళలకు లక్ష్మీకటాక్షం

కోట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం త్వరలో ఎన్టీఆర్ విద్యాలక్ష్మీ, ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మీ పథకాలను ప్రారంభించనుంది. రెండు రోజుల కిందట ఈ మేరకు అర్హతలను విడుదల చేసింది. స్త్రీనిధి ద్వారా అవసరమైన రుణాలు అందించనున్నారు. విద్యాలక్ష్మీ పథకం కింద పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే పిల్లలకు రూ లక్ష వరకు ఆర్థిక సాయం చేస్తారు. కల్యాణ లక్ష్మీ ద్వారాను రూ లక్ష ఇస్తారు. ఒక వేళ సభ్యురాలు మరణిస్తే మాఫీ చేస్తారు. ఈ పథకాలతో కేవలం సభ్యులకే కాకుండా సమాఖ్యలకు స్త్రీనిధి ఉద్యోగలకు లాభం చేరూరుతుందిని ఆశాఖ అధికారులు చెప్పారు.

## మాజీ ఆయకట్టు చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



పెళ్లకూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: పెళ్లకూరు మండలం మాజీ స్వర్ణముఖి ఆయుకట్టు చైర్మన్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పేరం రమేష్ నాయుడు ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ నెల విజయశ్రీ దంపతులు మంగళవారం నాడు పెళ్లకూరులోని నివాసంలో కలిసి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, నేలవల్లి సిద్ధులు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

కోట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో తొమ్మిది అంగన్‌వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు నుంచి దరఖాస్తులు చేసుకొవచ్చునని కోట ప్రాజెక్ట్ సిడిపిఓ,ఎన్. మునికుమారి తెలిపారు. ఆమె మంగళవారం కోటలో విలేకర్లతో మాట్లాడారు పోస్టుల వివరాలను వెల్లండించారు. అక్టోబర్ 15 తేది లోపాల అర్హులైన వారు కోట ప్రాజెక్ట్‌లో దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు. అభ్యర్థులు పదోవతరగతి పాస్ ఉండాలని, 21 నుంచి 35 సంవత్సరాల లోపు వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.

## అవార్డు అందుకున్న జీవిత ఖైదు యుగంధర్



శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాత వార్త: ఏర్పేడు మండలం, జంగా లపల్లి చెందిన యుగంధర్ కడప సెంట్రల్ జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్న విషయ ం విధితమే. శిక్షణ అనుభవిస్తూనే చదువు మీద ధ్యాసతో పోలీసుల సహకారంతో నాలుగు డిగ్రీలు, మూడు పీజీలు చేశాడు. ఇటీవల బిఏ పరీక్షల్లో 8.2 పాయింట్లు సాధించి రెండు తెలుగు రాష్ట్రాల్లో మొదటి స్థానం సాధించాడు. మంగళవారం హైదరాబాదులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దూరవిద్య యూనివర్శిటీ 26వ స్నాతకోత్సవంలో బంగారు పతకం, బుక్ ప్రైజ్ అవార్డును అందుకున్నారు.

## స్వచ్ఛకుప్పం సాధనే లక్ష్యంగా పనిచేద్దాం

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ -ఘనంగా స్వచ్ఛోత్సవ్, ఇ-ఆటోలతో ర్యాలీ!!



కుప్పం, సెప్టెంబర్ 30ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు పిలుపుకు మేరకు స్వచ్చాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛకుప్పం సాధనే లక్ష్యంగా అందరూ కలసి పనిచేద్దామని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి కుప్పంలో కడ, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు అధ్వర్యంలో కుప్పంలో భారీ ఎత్తున స్వచ్ఛోత్సవ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్ , ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా. బిఆర్. సురేష్‌బాబు, పికెఎం మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, డిఎస్పీ పార్థసారథి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కుప్పం మున్సిపాలిటీ స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డుకు ఎంపికయ్యేలా ప్రజలు సహకరిం చాలని కోరారు. కుప్పాన్ని మోడల్ మున్సిపాలిటిగా మలచేందుకు 1400కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్‌స్టేడియం,ఎల్‌జి బర్నింగ్ యూనిట్ స్మశాన వాటిక పనులు మొదలయ్యా యన్నారు. త్వరలోనే పార్కులు, రహదారుల సుందరీకరణ పనులు చేపడ్తామన్నారు. మున్సిపాలిటీలో ఇ-ఆటోలతో నిత్యం ఇళ్ల వద్దనేచెత్తను సేకరిస్తున్నట్లు తెలిపారు. కుప్పాన్నిశుభ్రంగా ఉంచేందుకు కమీషనర్ చూపుతున్న చొరవను అభినందించారు. ఈసందర్భంగా పట్టణంలో ఇ-ఆటోలతో ర్యాలీ చేపట్టారు. మహాత్ముడి చిత్రపటం వద్ద దీపాలు వెలిగించారు. విద్యార్థులు స్వచ్ఛకుప్పంపైచేసిన మాష్‌అప్ కార్యక్రమం ఎంతో అలరించింది. కార్యక్రమాల్లో రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, సతీష్, అర్బన్ సిఐ శంకరయ్య, కౌన్సిలర్లు జిమ్‌దాము, జాకీర్,సోమశేఖర్,సురేష్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, నేతలు వెంకటేష్,సత్యేంద్రశేఖర్, కో క్లస్టర్ ఇన్‌చార్జ్‌తిరుమగళ్, ఆర్‌ఆర్ రవి, జనసేన నరేష్, బిజెపి తులసినాథ్ ,గ్రీన్‌ఫోర్ సంస్థ ప్రతినిధి లావణ్య పాల్గొన్నారు.

## చివరి "స్నపనం" తో సేదదీరిన ఉత్సవర్లు



తిరుమల,సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి: శేషాచలంలో వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడికి కన్నులపండువగా జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు మంగళవారం మధ్యాహ్నం నుండి శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామివారికి విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాధారణంగా బ్రహ్మోత్సవాల్లో స్నపన తిరుమంజనం జరిపించడం సాంప్రదాయం. అయితే ఈ ఏడాది నాల్గవరోజు జరిగిన తిరుమంజనం అభిషేకం మళ్ళీ ఏడవరోజు మంగళవారం మధ్యాహ్నం వేదపండితులు, అర్చకులు వేదమంత్రా లతో, నీరు, చందనం, కొబ్బరి జలం, పాలు, పెరుగు, తేనె, సుగంధద్రవ్యాలతో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. విలువైన డ్రైఫ్రూట్స్ ఫ్లవర్‌ఫెటల్స్,మాలలు కిరీటాలు ప్రత్యేకించి కుంకుమ పువ్వుతో తయారుచేసిన పూలమాలలు కిరీటాలు అలంకరించి ధూపదీప కర్పూర హారతులిచ్చారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. పెద్దజీయ్యంగారు, చిన్నజీయ్యంగారు, టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ దంపతులు, జెఈఓ వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, వేదపండితులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో శివయ్య ఆయుధ పూజ



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్దలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలోని ఆకాశ వినాయక ఆలయానికి సమీపంలోని నిత్యకళ్యాణోత్సవం మండపం వద్ద ఆయుధ పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇక్కడ పూజలకు వాడే వస్తువులు, అలాగే ఉత్సవ మూర్తులును ఏర్పాటు చేసారు. ఇక్కడ హోమాలు ఏర్పాటు చేసారు. పౌరోహితులు శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆయుధ పూజల్ని నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఈ ఏడాది ఆయుధ పూజలకు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు సంబంధం,కరుణాకర్ గురుకుల్ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్,సురేష్ పూజలు నిర్వహించారు.అలంకార కవచాల్ని చక్కగా స్వామి రూపంలో రూపొందించారు. వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా యువ పూజారులు పూజలు నిర్వహించి హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామివేదపండితులు ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,టెంపుల్ వెంకటస్వామి సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న ఆలంకారాలు





శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నవమి సందర్భంగా ఆయుధ పూజలు నిర్వహించారు. కొన్ని ఆలయాల్లో అష్టమి పూజలు నిర్వహించారు. దాంతో భక్తులు అష్టమినా? నవమా?అనే మీమాంసలో ఉన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమ్మవారిని సిద్ధి ధాత్రి మహిషాసుర మర్ధిని అలంకారం జరిపారు. కనకాచలంపై వెలసిన దుర్గమ్మకు కనకదుర్గా అలంకారం. ఏడుగంగమ్మల ఆలయంలో వెలసిన అమనమవారికి సిద్ధి ధారిత్రి దేవి అలంకారం జరిపారు. చిన్న,పెద్ద గంగమ్మలకు దుర్గా దేవి అలంకారం, పొనగల్‌లోని పొన్నాలమ్మకు దుర్గా దేవి అలంకారం. బజారు వీధిలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఇంద్రాణి అమ్మవారి అలంకారం, భాస్కరపేటలో చామండేశ్వరి ఆలయంలో అమ్మవారికి దుర్గాదేవి అలంకారం,బహదూరు పేటల్లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ప్రత్యేకాలంకారం జరిపారు. ముత్యాలమ్మకు దుర్గాదేవి అలంకారం జరిపారు.

## బ్రహ్మాండనాయకునికి భక్తనీరాజనం



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: ఏడుకొండలస్వామి భక్తజనవల్లభుడు.తనను నమ్మి కొలిచిన వారిని సదా కాపాడుతాడనేది భక్తకోటి ప్రగాడవిశ్వాసం. ఇప్పుడు వేంకటేశ్వరస్వామివారికి జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు ఉదయం సూర్యప్రభవాహన సేవముందు కళాకారులు రకరకాల ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. దేశంనలుమూలల నుండి వచ్చిన కళాకారులు తమ కళా ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు.స్వామివారి సేవలో అప్సరసలే ఆనాడు పాలసముద్రంలో శ్రీమహావిష్ణువును తమ నాట్యభంగిమలతో ప్రసన్నం చేసుకున్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి విశేష అభిషేకాలు



పాకాల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: పాకాల మండలంలో స్థానికంగా ఆనందగిరి కొండపై వెలసి ఉన్న శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు నిర్వహించారు. కోరిన వారికి కొంగు బంగారమై విరాజుల్లుతున్న శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారిని ప్రతీ మంగళవారం రోజున భక్తులు దర్శించుకొనుటకు పెద్ద ఎత్తున ఇక్కడికి తరలి వస్తుంటారు. పాకాల మండలంలోని ఆలయం ప్రముఖ పర్యాటక కేంద్రంగా దిన దిన ప్రవర్తమానంగా కార్యరూపు దాల్చుతున్న ఈ సందర్భంలో ఇక్కడికి వచ్చే భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశ పెట్టినప్పటి నుంచి సదూర ప్రాంతాల నుంచీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ దర్శనానికి భక్తుల తాకిడి క్రమేనా పెరుగుతూ వస్తోంది.

## వి.కోటలో 4005 పాల కలశాలతో శోభాయాత్ర

వి.కోట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని దుర్గాష్టమి సందర్భంగా వి.కోటలో మహిళలు 4005 పాల కలశాలను తలపైపెట్టుకుని శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్ర పురవీధుల్లో కొనసాగింది. అనంతరం మహిళలు కాలి నడకనే కలశాలతో దుర్గామాత ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారికి కలశాలు నైవేద్యంగా సమర్పించారు. ప్రభుత్వ విప్‌కంచర్లశ్రీకాంత్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సిఎం చంద్రబాబు నాయుడు వి.కోటకుకృష్ణాజలాలు తేవడం, దసరా ఉత్సవాల్లో మహిళలు సంతోషంగా పాల్గొనడం శుభ సూచకమని ఆయన పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్త దామోదర్‌రెడ్డి దంపతుల తొలిపూజతో శోభాయాత్ర మొదలైంది. రాజస్థానీ మార్వాడీ మహిళలు పెద్ద ఎత్తున శోభాయాత్రలో పాల్గొనడం విశేష ం. వి.కోటకు చెందిన విజయకుమార్ రాజుకుటుంబీకులు మహిళలకు మంగళకరమైన వస్తువుల కిట్‌ను ఉచితంగా అందించారు. కార్యక్రమాల్లో జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపిపి యువరాజ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ రామచంద్రనాయుడు, మాజీఎంపిపి సులోచన రంగనాథ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.